నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శుక్రవారం | 22 మార్చి 2024 | www.navatelangana.com

పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తాం

నవతెలంగాణ-మిరుదొడ్డి



పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ప్రేమ్ కేర్ ఆస్పత్రి కృషి చేస్తున్నదని డాక్టర్ దాసరి శ్రవణ్ కుమార్ అన్నారు మిరుదొడ్డి మండల కేంద్రంలో గురు వారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని పేద, బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా వైద్యం అందించడం సంతోషంగా ఉందన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో సుమారుగా 200 పైగా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించినట్టు చెప్పారు. అంతేకాకుండా ఉచితంగా మాత్రలు కూడా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు గజ్జల శ్రామికతో పాటు రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్



తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమించినందుకు సీఎం రేవంత్‌రెడ్డిని గిరధర్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంరద్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, వెడ్మ, బొజ్జు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

అపార నష్టం...
అందేనా పరిహారం



వడగండ్లతో రైతుకు కడగండ్లు

- నేలవాలిన వరి, మొక్కజొన్న, జొన్న పైర్లు
- రాలిన మామిడి కాయ, పూత
- నీటి ఎద్దడితో ఎండిన పంటలు.. వానలతో ఉన్నది పోయింది
- పంట నష్టపరిహారం ప్రకటించని ప్రభుత్వం
- వ్యవసాయ మంత్రి మొక్కుబడి ప్రకటనతో రైతులో ఆందోళన
- ఎకరాకు రూ.10 వేల పరిహారమివ్వాలి : సీపీఐ(ఎం)

సాగునీటి ఎద్దడితో పంటలెండి నష్టపోయిన రైతులకు అకాల వడగండ్ల వానలు పడి మరింత కుంగదీశాయి. రెండు విధాల పంట నష్టమేర్పడింది. ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు పడడంతో చేతికొచ్చే దశలో ఉన్న పంటలు దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్న, జొన్న పొద్దు తిరుగుడు, కూరగాయలు, మామిడి తోటలకు తీవ్రగా నష్టం వాల్లింది. మూడు జిల్లాల్లో వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసింది. పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకునేందుకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. పంట బీమా పథకం లేకపోవడంతో పంట నష్టపరిహారం అందని ద్రాక్షలా మారింది. ఈ ప్రభుత్వం కూడా పంట నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం ఎకరాలకు రూ.10 వేల సాయం చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని మాత్రమే ప్రకటన చేశారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడు జిల్లాల్లో కలిపి యాసంగీ సీజన్‌లో 793939 ఎకరాల్లో వివిద రకాల పంటలు సాగయ్యాయి. వీటిల్లో అత్యధికంగా వరి సాగైంది. కొద్దిమేరకు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు పంటలతో పాటు కూరగాయలు, మామిడి, బొప్పాయి, అరటీ వంటి తోటలు కూడా ఉన్నాయి. యాసంగీ సీజన్‌లో ఆయా ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తక్కువగా ఉండడతో సాగునీటి విడుదల విషయంలో ప్రభుత్వం వారబంధీ పద్దతి అనుసరిస్తూ పొదుపుగా వాడేలా చూస్తుంది. వచ్చే వర్షాకాలంలోనూ వర్షాభావ పరిస్థితులేర్పడితే సాగునీటికే కాదు తాగునీటికీ కటకట తలెత్తే ప్రమాదముంది. సాగునీటి ఎద్దడి వల్ల సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలో పంటలెండిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడడం వల్ల బోరుబావులు ఇంకిపోయి వరి పైర్లు చేతికొచ్చే దశలో ఎండిపోయి నష్టమేర్పడుతోంది. ఈ దశలోనే మూలిగే నక్కపై తాటికాయ పడినట్టు అకాల వడగండ్ల వానలు పడ్డాయి. బలమైన ఈదురు గాలులు వీచాయి. రాళ్ల వానలు కురిశాయి. దీంతో వరి, మొక్కజొన్న, జొన్న, మామిడి, బొప్పాయి, పొద్దు తిరుగుడు, అరటీ, కూరగాయల వంటి పంటలు దెబ్బతిన్నారు. రెండు రకాలుగా పంట నష్టమేర్పడడంతో రైతులు తీవ్రగా దెబ్బతిన్నారు. పంట నష్టపోయిన రైతుల్ని గుర్తిచి పంట నష్టపరిహారం చెల్లించాలని రైతులు, రైతు సంఘాలు కోరుతున్నాయి. అపారగా పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకునేదుకు పంట నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

వడగండ్లతో పంటలు ధ్వంసం..

వాతావరణలో వచ్చిన మార్పుల వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసన అకాల వర్షాల ప్రభావం ఉమ్మడి మెదక్ జిలాల్లోనూ కనిపించింది. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలో బలమైన ఈదురు గాలులు వీచాయి. రాళ్లతో కూడి వర్షం పడింది. మెదక్, సంగారెడ్డి జిల్లాలోనూ ఇదే మాదిరి వర్షాలు కురయడంతో పంటలు దెబ్బతిన్నాయి. సిద్దిపేట జిల్లాలో వ్యవసాయ శాఖ ప్రాథిమిక అంచాన ప్రకారం... 2806 ఎకరాల్లో వివిద రకాల పంటలు నష్టపోయినట్లు గుర్తించారు. 600 ఎకరాల్లో వరి, 1405 ఎకరాల్లో మొక్క జొన్న, 98 ఎకరాల్లో పొద్దుతిరుగుడు, 289 ఎకరాల్లో కూరగాయలు, 414 ఎకరాల్లో మామిడి తోటల్లో పంట నష్టమేర్పడినట్లు అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 1794 మంది రైతులకు సంబంధించిన పంటలు దెబ్బతిన్నాయని గుర్తించారు. సంగారెడ్డి జిల్లాల్లోని పలు మండలాల్లో కురిసిన అకాల వర్షాల వల్ల వరి, మొక్కజొన్న, జొన్న, అరటీ, మామిడి, బొప్పాయి, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. ప్రాదమిక అంచాన ప్రకారం 714 ఎకరాల వరకు వివిద పంటలు నష్టపోయినట్లు గుర్తించారు. మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనూ వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా నిజాంపేట మండలంలో 1400 ఎకరాల వరకు పంటలు నష్టపోయాయి. బచ్చురాజుపల్లి, నస్కల్, కల్వకుంట, నార్లపూర్, వెంకటాపూర్, చల్మెడ, రాంపూర్ వంటి గ్రామాల్లో పంటలు నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ గుర్తించింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 5500 ఎకరాల వరకు పంట నష్టమేర్పడినట్లు రైతులు చెబుతున్నారు.

పరిహారం అందేనా..?

రైతులు సాగు చేసిన పంటలు ప్రకృతి వైపరిత్యాల వల్ల దెబ్బతిని నష్టపోతే ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలి. గతంలో పంటల బీమా పథకం అమలయ్యేది. ఏదైన ప్రకృతి వైపరిత్యం వల్ల పంట దెబ్బతింటే గుర్తించి పరిహారం మంజూరు చేసేది. పసల్‌బీమా పథకాన్ని కేంద్రం అమలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని కొనసాగించడంలో అనేక కొర్రీలు ముందుకొచ్చాయి. అకాల వర్షాలు, సాగునీటి ఎద్దడి వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం కనీసం వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకైనా నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పట నష్టపరిహారం ఇస్తామని స్పష్టమైన ప్రకటన చేయకపోయినా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం ఎకరాలకు రూ.10 వేల పరిహారం ఇస్తామని సూచన ప్రాయంగా చెప్పారు. కనీసం ఆ పద్దతిలోనైనా ఎకరాకు రూ.10 వేలనష్టపరిహారం చెల్లించి రైతుల్ని ఆదుకోవాలి. అయితే పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో జూన్ వరకు ప్రభుత్వం పరిహారం ఇచ్చే పరిస్థితి ఉండదంటున్నారు. కనీసం నష్టపరిహారం మంజూరు చేసి కోడ్ ముగిశాకనైనా రైతులకు చెల్లించేలా చూడాల్సి ఉంటుంది.

నష్టపరిహారమిచ్చి రైతుల్ని ఆదుకోవాలి..



వంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. కరువు పరిస్థితుల ప్రభావంతో యాసంగీలో సాగు చేసిన పంటలు ఎండిపోయి నష్టపోయారు. తీరా కొద్దిపాట పంటైనా చేతికొస్తుందనే దశలో అకాల వర్షాలు పడి మరింత నష్టం వాటిల్లింది. రెండు విధాలా నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి. లేకపోతే రైతు ఆత్మహత్యలు షురూ అయ్యే ప్రమాదముంటది. ఎకరాలకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం మంజూరు చేసి ఈసీ అనుమతితో రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలి. లేని పక్షంలో రైతులకు అండగా సీపీఐఎం పోరాడుతుంది. మామిడి తోట దెబ్బతినడం వల్ల రైతులకు వచ్చే ఏడాది వరకు ఏలాంటి ఆదాయం రాదు. దీంతో పండ్ల తోటల రైతులకు ఎకరాకు రూ.20 వేల పరిహారం చెల్లించాలి.

- జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

అనుమానాస్పదంగా మహిళా మృతి

నవతెలంగాణ-టేక్మాల్





మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో ఓ మహిళ గురువారం తెల్లవారుజామున అనుమాస్పదంగా మృతి చెందింది. పోలీసులు, మృతురాలి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దుబ్బగళ్ళ సంగమ్మ (48) గురువారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో మృతి కనిపించింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. జాగీలాలను రప్పించి క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంగమ్మకు ఎవరితోనూ శత్రుత్వం లేదని అందరితో కలుపుగోలుగా ఉండి పలకరించేదని కుటుంబ సభ్యులు తెలిపారు. తామంటే గిట్టని వారే తన తల్లిని హత్య చేశారని మృతురాలి కుమారుడు ఆవేదన వ్యక్తం చేశారు



పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని.. వెంటనే వారికి పెండింగ్ డబ్బులు ఇవ్వాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ డిమాండ్ చేశారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో గురువారం ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. భూంపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ హక్కుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. వేసవి కాలంలో కూలీలకు పార, గడ్డపార, ఛార్జీలు మిగతా అలవెన్స్ లు అందించాలన్నారు. పని ప్రదేశంలో హక్కుగా అందించాల్సిన నీరు,నీడ, ప్రథమ చికిత్స పెట్టె, తప్పకుండా ఉండాలన్నారు. ఉపాధి కూలీలకు 200రోజులు పని కల్పించి వారికి ప్రమాద బీమా రూ.5లక్షల రూపాయలు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ హక్కుదారులు తదితరులు పాల్గొన్నారు.



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రాయపోల్

మద్యానికి బానిసై ఓ వ్యక్తికి కుటుంబ సభ్యులు మద్యం మానివేయాలని చెప్పడంతో.. మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో గురువారం జరిగింది. రాయపోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అనాజీపూర్ గ్రామానికి చెందిన మంగలి ఆంజనేయులు (55) మంగలి వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొద్ది రోజులుగా ఆంజనేయులు మద్యానికి బానిసయ్యాడు. మద్యం సేవించి ఇంటికొచ్చి కుటుంబ సభ్యులతో తరచూ గొడవలు పడుతుండేవాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం వారి బంధువుల వివాహం పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఉందని కుటుంబ సభ్యులందరూ వెళ్దామని చెప్పితే ఆంజనేయులు వెళ్లలేదు. వివాహానికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చే సరికి ఇంట్లో లేడు. అప్పుడప్పుడు మద్యం సేవించినప్పుడు ఇంటికి రాకుండా ఎక్కడో ఉండేవాడు. ఇప్పుడు కూడా అలాగే వెళ్లి ఉండొచ్చని అనుకున్నారు. కానీ గురువారం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూసేసరికి వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న అంజనేయులు మృతదేహం కనిపించింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించగా.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైరఘుపతి తెలిపారు.



ఇరు వర్గాల ఫిర్యాదుతో ఒగ్గు పూజారులపై కేసు నమోదు

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ఒకటో వార్డులో గల శ్రీ రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయంలో ఈనెల 20న సాయంత్రం 6 గంటలకు ఒగ్గు పూజారుల మధ్య జరిగిన పరస్పర దాడిలో ఇరు వర్గాలకు చెందిన అందరు ఒగ్గు పూజారుల మీద కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు తెలిపారు.గురువారం పోలీస్ స్టేషన్‌లో ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఎస్ఐ వెల్లడించారు. రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయంలో ఇటీవలే నూతనంగా కమ్మరపల్లికి చెందిన పయ్యావుల వర్గంలోని పదిమంది ఒగ్గు పూజారులు నూతన గుర్తింపు కార్డులు తెచ్చుకొని, ఆలయంలో పూజలు, పట్నాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, అదే ఆలయంలో పట్నాలు, పూజలు నిర్వహించే చెరుకూరి, కోటి వర్గాలకు చెందిన ఒగ్గు పూజారులు అభ్యంతరం తెలిపారు. చెరుకూరి, కోటి వర్గాలు పయ్యావుల వర్గంపై కర్రలు రాళ్లతో దాడి చేయగా, పయ్యావుల వర్గం వారు చెరుకూరి, కోటి వర్గంపై కూడా ప్రతిదాడి చేశాయి. ఈ దాడిలో కొంతమంది గాయాల పాలయ్యారు. ఈ క్రమంలో గురువారం కమ్మరపల్లి నివాసి, పయ్యావుల వర్గానికి చెందిన ఒగ్గు పూజారి పయ్యావుల బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లయిపల్లి, రేకులకుంట గ్రామాలకు చెందిన ఒగ్గు పూజారులైన చెరుకూరి మల్లేశం, చెరుకూరి భూపతి, చెరుకూరి వెంకటి, చెరుకూరి కనకరాజు, పెరుగు లచ్చయ్యతో పాటు మరి కొంత మందిపై కేసు నమోదు చేశారు.అదేవిధంగా మల్లయిపల్లెకు చెందిన చెరుకూరి మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెరుకూరి, కోటి వర్గాలకు చెందిన ఒగ్గు పూజారులపై ప్రతి దాడి చేసిన పయ్యావుల వర్గానికి చెందిన ఒగ్గు పూజారులైన ధారబోయిన బాలరాజు, రాజమల్లు, మల్లేశం, ఎల్లయ్య, కొమురయ్య, బాలమల్లుతో పాటు మరి కొంత మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు చేసి సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ వెల్లడించారు.

సహనాన్ని మించిన సంపద లేదు

- హుస్నాబాద్ సివిల్ న్యాయమూర్తి శివరంజని
- దాచారంలో న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-బెజ్జంకి



సహనాన్ని మించిన సంపద ఈ లోకంలో మరొకటి లేదని హుస్నాబాద్ న్యాయస్థానం సివిల్ న్యాయమూర్తి శివరంజని అన్నారు. మండల పరధిలోని దాచారం గ్రామంలో గురువారం హుస్నాబాద్ న్యాయస్థానం అధ్వర్యంలో గ్రామస్తులకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి శివరంజని హజరై చట్టాలపై, న్యాయస్థానం విధులుపై ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టాలకు అందరూ సమానమేనని.. వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. అందరూ నేరాలకు దూరంగా ఉండాలని.. తప్పు చేస్తే శిక్ష తప్పదనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. జెడ్పీటీసీ కడగండ్ల కవిత,ఎంపీటీసీ కొలిపాక రాజు, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు చిట్టారి రవీందర్, న్యాయవాదులు బాబాయిమాత,జనార్ధన్ రెడ్డి,లింగాల శ్రీనివాస్, కచ్చు సంపత్, ఏఎస్ఐ శంకర్ రావు,గ్రామస్తులు హజరయ్యారు.

ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

- లారీని వెనక నుంచి ఢీకొట్టిన కారు
- ఒకరు మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఔటర్ రింగ్ రోడ్డుపై లారీని వెనకాల నుంచి కారు ఢీకొట్టిన ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని పాటి ఔటర్ రింగ్ రోడ్డు పై గురువారం సాయంత్రం జరిగింది. బీడీఎల్ భానూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదులోని వనస్థలిపురానికి చెందిన గిరి(50) శ్యాంసుందర్ గౌడ్, దత్తాత్రేయ, సుధాకర్లు గురువారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని పాటి శివారులో గల ఔటర్ రింగ్ రోడ్డుపై ముందు వెళ్తున్న లారీని వారి కారు వెనకాల నుంచి ఢీకొట్టింది. దాంతో కారు ముందల భాగం నుజ్జునుజ్జయింది. గిరి (50) తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. శ్యాంసుందర్ గౌడ్, దత్తాత్రేయ, సుధాకర్లకు తీవ్ర గాయాలు కాగా ముగ్గురిని హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. గిరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బీడీఎల్ భానూరు సిఐ రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహబూబ్‌సాగర్ చెరువులోని గుర్రం డెక్క తొలగింపు



నవతెలంగాణ-సంగారెడ్డి

మహబూబ్‌సాగర్ చెరువులో గల గుర్రం డెక్కను తొలగించాలని మత్స్య సహకార సంఘం సభ్యులు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని కోరగా.. అధికారులతో మాట్లాడి గురువారం తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. చాలా రోజులుగా చెరువులో గుర్రం డెక్క పేరుకపోవడంతో మత్స్యకారులకు తీవ్ర ఇబ్బందులు కలిగాయని మత్స్య సహకార సంఘం అధ్యక్షులు నాగేష్ అన్నారు. గుర్రం డెక్క తొలగించే మిషన్ హైదరాబాద్ నుంచి తెప్పించిన జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ తొలగింపు ప్రక్రియ రెండు నెలలు కొనసాగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసింహరాజు, కోశాధికారి అశోక్, డైరెక్టర్లు వంశీ, రాఘవేంద్ర, గుర్రం, నాగేష్, గుర్రం సూరి, రమేష్, సంతోష్, దీన్ దయాల్ కుమార్, గుర్రం సత్యనారాయణ, నీలయ్య దశరధి తదితరులు పాల్గొన్నారు.

విష ప్రయోగంతో గేదెలు మృత్యువాత

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన రైతు మట్టెల కనకయ్య యొక్క రెండు పాడిగేదెలు విష ప్రయోగంతో గురువారం మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. రెండు గేదెల విలువ రూ.2లక్షలు ఉంటుందని వాపోయాడు. గుర్తుతెలియని వ్యక్తులు విష ప్రయోగం చేసి చంపారని ఆరోపించాడు. గేదెలే జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్నానని కన్నీటి పర్యంతమ య్యాడు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతు కనకయ్యను ఆదుకుంటామని, ఇట్టి విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాజీ సర్పంచ్ లు ముత్యాల సంజీవరెడ్డి, బద్దం రాజిరెడ్డి, గ్రామస్తులు రాజిరెడ్డి, లింగమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాతవరణ మార్పు ఎన్నికల ప్రచారాంశం కావాలి

- ఐఐటీ బొంబాయి ప్రొఫెసర్ డి.పార్థసారథి

నవతెలంగాణ-పటాన్‌చెరు



మానవ ప్రేరేపిత వాతావరణ మార్పుల వల్ల ప్రకృతిలో ప్రమాదకరమైన మార్పులు సంభవిస్తున్నాయని, అది ఎన్నికల ప్రచారాంశం కావాలని ఐఐటీ బొంబాయిలోని హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ డి.పార్థ సారథి అభిలాషించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు, ప్రజా సమూహాలు, ఎన్నికలు' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉప న్యాసం చేశారు. వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను, కష్టాలను ఎన్నికల సమస్యగా సాధారణ ప్రజలు ఎందుకు లేవనెత్తడం లేదో అర్థం చేసుకోవడానికి ఈ చర్చ కొనసాగించారు. యువతలో వాతావరణంపై అవగాహనను పెంచే సందర్భంలో వాతావరణ న్యాయం యొక్క అర్థం, ఆవశ్యకతపై డాక్టర్ పార్థసారథి అవగాహన కల్పించారు. ప్రపంచ సహకారం, ప్రాంతీయ ఒప్పందాలు, స్థానిక క్రియా శీలతను ప్రోత్సహించడంపై దృష్టి సారించే కొత్త విధానాన్ని ప్రతిపాదించారు. ప్రస్తుతం నిపుణుల చర్చలు, శాస్త్రీయ చర్చలకు పరిమితమైన రోజువారీ సంభాషణలలో వాతావరణ మార్పులను భాగం చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. తొలుత, జీఎస్ఏహెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోప్మాన్ జోస్ అతిథిని ఆహ్వానించి, సత్కరించారు. సోషియాలజీ విభాగం డాక్టర్ అవినాష్ అతిథి స్వాగతించగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రోమా భట్టాచార్య నందన సమర్పణ చేశారు. సామాజిక, పర్యావరణ సమస్యలను ఎత్తిచూపి, సానుకూల సూర్పును తీసుకురావడానికి ఒకచోట చేర్చి, ఆయా అంశాలపై చర్చలను జీఎస్ హెచ్ఎస్ నిర్వహిస్తోందన్నారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ ప్రాంతాల్లోని పేదల కోసం ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని తీసుకువచ్చిందని.. కాబట్టి అందూ సద్వినియోగం చేసుకోవాలని మిరుదొడ్డి ఎంపీడీవో గణేష్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఉపాధి హామీ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం పనులు చేయాలని కూలీలకు సూచించారు. నిరుపేద కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవా లన్నారు. పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడా లని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వలస లు వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఈ చట్టాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్ర మంలో టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సీబీఎల్ పరిశ్రమలో మొక్కలు నాటిన చుక్క రాములు

నవతెలంగాణ-సంగారెడ్డి



ఏబి ఇన్ బేవ్ ఇండియా ఎంప్లాయిస్ యూనియన్ సీబీఎల్ బీరు పరిశ్రమలో సీఐటీయూ యూనియన్ 25 ఏండ్ల సిల్వర్ జూబ్లీ వారోత్సవాల సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాల్లో గురువారం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బీరం మల్లేశం ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి, కంపెనీ రీజినల్ హెడ్ మాధవ రాజు, హెచ్ ఆర్‌హెడ్ జితేంద్ర, ప్లాంట్ హెడ్ విజయ్ కుమార్, హెచ్ ఆర్ మేనేజర్ రామ్మోహన్‌నావు, ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నరావు, ఆఫీస్ బేరర్స్, కమిటీ సభ్యులు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్రమంగా వెంచర్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఎంపీడీవో గణేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ శ్రీనివాస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్‌ను తొలగించడంతోపాటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో వెంచర్ లు ఏర్పాటు చేస్తే గ్రామపంచాయతీకి చెందాల్సిన భూమికి హద్దులు ఏర్పాటు చేసి అధికారులు కాపాడాలని సూచించారు. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెంచర్లు ఏర్పాటు చేస్తే పేద ప్రజలు మోసపోయే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
శుక్రవారం | 22 మార్చి 2024 | www.navatelangana.com

పీఆర్‌సీ కమిషన్‌ను అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పీఆర్‌సీ కమిషన్‌ను కలిసి విలేజ్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వైద్యనాథ్ మాట్లాడుతూ.. వ్యవసాయ అధికారి బేసిక్ పేస్కేల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పే స్కేల్‌తో సమానంగా ఉండాలని కోరారు. వ్యవసాయ అధికారికి వాహన సదుపాయం కల్పించాలన్నారు. పీఆర్‌సీ కమీషనర్ గవర్నమెంట్‌కి తగు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ బి.కృపాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జి.కృపాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, పబ్లిసిటీ సెక్రటరీ మానస తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-ఝరాసంగం



మండల కేంద్రంలో గత మూడ్రోజులుగా కొనసాగుతున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో గురువారం సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ పాఠశాల పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అంతకు ముందు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన క్రితకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు శాలువా పూలమాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మండల విద్యాధికారి శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.



రూరల్ సీఐ నయిూముద్దీన్‌కు సన్మానం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ నయిూముద్దీన్‌ను కులంపల్లి కోఆప్షన్ మెంబర్ హర్షద్ జమా పటేల్ గురువారం ఈ కార్యక్రమంలో ఎస్సై రాములు నాయుడు, జమ్మూ తదితరులు ఉన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు అదృశ్యం

నవతెలంగాణ-జహీరాబాద్, రాయికోడ్



సంగారెడ్డి జిల్లాలో రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు అదృశ్యమయ్యారు. బీహెచ్ఈఎల్ ఎల్ఐసీ కాలనీలో నివాసం ఉండే రంజిత్ కుమార్ అనే యువకుడు తన స్వగ్రామమైన రాయికోడ్ మండల పరిధిలోని శంషోద్దీన్‌పూర్ గ్రామానికి ఈనెల 14వ తారీఖున వచ్చాడు. ఆరోజు అక్కడే ఉండి తరువాత రోజు ఉదయం హైదరాబాద్‌కు వెళ్తున్న అని ఇంట్లో చెప్పి బయల్దేరాడు. కానీ హైదరాబాద్‌లోని ఇంటికి రాలేదు. దాంతో చుట్టుపక్కల, బంధువుల వద్ద విచారించిన ఆచూకీ లభ్యం కాలేదు. దాంతో అతడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా రంజిత్‌కుమార్ ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు తెల్లని షర్ట్, తెల్లని ప్యాంట్ వేసుకున్నాడని.. అతడి ఎత్తు 5'7 ఉంటుందని.. నలుపు రంగు వెంట్రుకలు ఉంటాయని పోలీసులు తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 8712656770, 87126732, 8019758698 తెలపాలని ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.



జహీరాబాద్ పట్టణంలోని మేస్త్రి కాలనీకి చెందిన అనిల్‌కుమార్ ఈనెల 16వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడు. ఆయన భార్య సురేఖ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఆచూకి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

రోడ్ల మరమ్మతులకు నిధుల విడుదలపై ఎంపీటీసీ హర్షం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.55 కోట్లను ఇటీవలే కేంద్రం విడుదల చేయడం పట్ల గుంజేటి ఎంపీటీసీ, నియోజకవర్గ బీజేపీ నాయకులు దేశెట్టి పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎంపీ, బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ చొరవతో రూ.55 కోట్లు రోడ్ల మరమ్మతులకు నిధులు అయ్యాయని.. ఈ సందర్భంగా బిబి పాటిల్ కు కృతజ్ఞతలు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరికి చర్యలు తీసుకోవాలని, రాబోయే రోజుల్లో జహీరాబాద్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

త్వరలో ఇండస్ట్రియల్ ఎంప్లాయిూస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

త్వరలోనే ఇండస్ట్రియల్ ఎంప్లాయిూస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు నిర్వహించనున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్‌ఓ) ఓ ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో ఇండస్ట్రియల్ ఎంప్లాయిూస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, బండ్లగూడ (రి.నం.TG-925)కు ఎన్నికల ప్రక్రియను పర్సన్ ఇన్‌ఛార్జి (పిఐసి) ద్వారా ప్రారంభించినట్టు.. వీలైనంత త్వరగా సొసైటీకి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఇండస్ట్రియల్ ఎంప్లాయిూస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ బండ్లగూడ ఎన్నికలు ముగిసి కొత్త సభ్యుల ఎన్నిక ప్రక్రియ పూర్తి అయ్యేవరకు, పర్సన్ ఇన్‌చార్జ్ ఆధీనంలో ఉన్న పటాన్‌చెరు, అమీన్‌పూర్ మరియు రామచంద్రాపురం మండలాల్లోని పట్టాభూముల్లో ఎలాంటి కార్యకలాపాలు చేయవద్దన్నారు. భూముల స్వభావాన్ని మార్చవద్దని, ఎలాంటి ఉల్లంఘనలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

అంబేద్కర్ పూలే సేవా సమితి కమిటీలు రద్దు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్రంలోని అన్ని జిల్లా, డివిజన్, మండలాల, గ్రామాల కమిటీలు మరియు సంఘంలోని అన్ని రకాల కమిటీలు రద్దు చేయాలని పూలే సేవా సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో స్థానిక అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో గురువారం అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి అధ్యక్షతన వహించగా.. రాష్ట్ర అధ్యక్షులు రహీమ్ పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాలతో సదరు కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డ మీద అమృత గౌడ్ ప్రకటించారు.



హనుమాన్ దేవాలయంలో సప్తహ ముగింపు కార్యక్రమాలు

నవతెలంగాణ-జోగిపేట

సప్తహ ముగింపు కార్యక్రమంలో భాగంగా అందోల్ మండల పరిధిలోని సంగుపేట గ్రామ సమీపంలోని మూడు గుంటల హనుమాన్ ఆలయంలో గురువారం సప్తహ ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జోగిపేట విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి రాము డీఈ శ్రీనివాస్‌తో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీరు పరమేష్, భక్తులు పాల్గొన్నారు.



రాచన్న ఆయల హుండీ లెక్కింపు

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని బేడంపేట్ రాచన్న స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.3,32,296 హుండీ ఆదాయం వచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఆలయ కమిటీ ఏవో షో రుద్రప్ప, చైర్మెన్ ధనరాజ్, అశోక్, కమిటీ మెంబర్స్, అర్చకులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో విజయం సాధించాలి



నవతెలంగాణ-ఝరాసంగం

రానున్న పార్లమెంటు ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని, అదే నమ్మకంతో పార్లమెంటు ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీ వచ్చే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేసే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహుమానంగా అందించాలన్నారు. అంతకుముందు కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వంద రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం ఏమిటో బయటపడిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మండల అధ్యక్షుడు వెంకటేశం, మాజీ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆజీజ్, నాయకులు నరసింహ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తికి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ ఇచ్చిందన్నారు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్ఏ పరిధిలో ధరణి భూ సమస్యలు పరిష్కారించాలని ఆదేశించిందన్నారు. కాబట్టి వెంటనే భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందుకు ఆర్డీఓ సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నారాయణఖేడ్ ఏరియా కమిటీ నాయకులు సతీష్, అరుణ్, బస్వరాజ్ పాటిల్, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్సిరాం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని వివిధ శాఖల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ ఉపాధ్యక్షులు వి.రాములు అన్నారు. స్థానిక సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. జహీరాబాద్ మండలంలో ప్రధానంగా తాగునీటి, విద్యుత్ సమస్యలు రాకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మిషన్ భగీరథ డీఈ కనీసం అధికారులకు అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసన్నకుమార్ తన పని విధానంలో మార్పు తీసుకురావాలని లేనియెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో లో వోల్టేజ్ కారణంగా తీవ్ర సమస్యలు ఏర్పడుతున్నాయని.. అలాగే కాసింపూర్, ధనసిరి, చిరాకుపల్లి, సత్వార్, ఓటిపి షేకాపూర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో నియంత్రికలు లేకపోవడంతో ఏ చిన్న సమస్య వచ్చినా ఎల్సీ తీసుకుంటారన్నారు. తద్వారా మిగతా వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కాబట్టి గ్రామానికో విద్యుత్ నియంత్రికలను ఏర్పాటు చేసి సమస్యలను ఎక్కడికి అక్కడ పరిష్కరించుకునే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులు సతీష్ కుమార్‌కు ఆదేశించారు. బూచినల్లి గ్రామంలో అంగ న్వాడీలో ఉండాల్సిన కోడిగుడ్లు.. విక్రయానికి ఎలా వచ్చాయని ప్రశ్నించడంతో సీడీపీఓ మాట్లాడుతూ.. ఆ గ్రామంలోని వైశ్య కుటుంబానికి గుడ్లు అందజేయగా.. వారు తినకపోవడంతో దుకాణంలో విక్రయించినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ దవఖానాల్లో రోగులకు సరిపడు బీపీ షుగర్ టాబ్లెట్లను ఉంచాలని శకాపూర్ ఎంపీటీసీ రాములు, మైనుద్దీన్లు డిమాండ్ చేశారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ తోటల సాగు చేసేందుకు సబ్సిడీ అందజేస్తున్నట్లు అగ్రికల్చర్ ఇన్చార్జి ఏవో శైలజ తెలిపారు. ఉపాధి హామీ విధులలో అధికారులు అవకతవకలకు పాల్పడి నిరుపేదలకు చెందాల్సిన డబ్బులు చెందడం లేదన్నారు. ఈ రకంగా పలు సమస్యలు సభ దృష్టికి తీసుకురాగా.. సంబంధిత అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ నాగ్ శెట్టి రాథోడ్, ఇప్పేపల్లి సొసైటీ చైర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి, మైనోద్దీన్, వైద్యులు డాక్టర్ సీతారామరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ అపర్ణ శివరాజ్ పాటిల్‌ను వారి స్వగృహంలో శాలువా, గజమాల, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించినట్టు వీరశైవ సమాజం చౌకీ మఠం అధ్యక్షులు చీల మల్లన్న తెలిపారు. సమాజ సభ్యులందరూ కూడా వారిని సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, కోశాధికారి పులుమామిడి వీరేశం, ఉల్లిగడ్డల నాగన్న, అంజయ్య, వీరప్ప, గోడపల్లి రవి సార్,ఈశ్వర్, నాగిశెట్టి, ఉల్లి గడ్డల శివకుమార్, మల్లయ్య స్వామి,చందు స్వామి, రాచన్న స్వామి, మహేష్ స్వామి, సంగమేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లిలో పోషణ పక్వాడ ప్రోగ్రామ్

నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లి రైతు వేదికలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ హరినందన్‌రావు, సీడీపీఓ రేణుక పటేట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ శ్రీమంతం, కిశోర బాలికలకు అన్నప్రాసన తదితర కార్యక్రమాలు చేశారు. అనంతరం గర్భిణీలు, కిశోర బాలికలు, బాలింతలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల్లో కాల్షియం, ఐరన్, ఫైబర్ తదితర పోషకాలు ఉంటాయని వాటి వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్‌వైజర్లు శైలజ, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



పుల్కల్ మండలాన్ని మరిచిన మంత్రి

- ఆయన గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసిన మండల నాయకులు
- నేడు మండలాన్ని పట్టించుకోకపోవడంతో తీవ్ర అసహనం

నవతెలంగాణ-పుల్కల్





గత అసెంబ్లీ ఎన్నికల్లో అందోల్ నియోజకవర్గం నుంచి బరిలో దిగిన దామోదర రాజనర్సింహ గెలుపు కోసం పుల్కల ఉమ్మడి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా శ్రమించారు. నాడు వర్షం పడుతున్నా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో విజయ దుందుబి మోగించిన ఆయన.. నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు కూడా చేపట్టారు. అయితే ఎన్నికల తర్వాత ఇప్పటివరకు ఆయన.. పుల్కల్ మండలాన్ని పట్టించుకోలేదని స్థానిక నాయకులు అసహనం వ్యక్తం చేశారు. అన్నీ తామై అహర్నిషలు కష్టపడితే మంత్రిగా ఉన్నప్పటికీ తమ మండలానికి ఒక్కసారి కూడా రాకపోవడం పట్ల తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక్క పుల్కల్ మండలం నుంచే దామోదర రాజనర్సింహాకు 600 ఓట్ల ఆధిక్యం వచ్చిందని దీన్నిబట్టి తాము ఏ విధంగా కష్టపడ్డామో తెలుస్తున్నదని స్థానిక నాయకులు అంటున్నారు. అయితే మంత్రిగా బాధ్యతలు చేపట్టి 4 నెలలు గడుస్తున్నా.. ఇప్పటివరకు మండలానికి రాకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ నాయకుడు గెలిస్తే ఎన్నో అభి వృద్ధి పనులు జరుగుతాయని ఆశిస్తే.. కనీసం పట్టించుకో వ డం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా మండలంలో పర్యటించి..సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

పోలీస్‌స్టేషన్ ప్రహారీ పక్కన నిలుపుతున్న అంబులెన్స్‌ల తొలగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎదురుగా, పోలీసు స్టేషన్ ప్రహరీ పక్కన గల ఖాళీ స్థలంలో గత కొన్నేండ్లుగా దాదాపుగా 30 అంబులెన్స్ వాహనాలను నిలుపుతున్న విషయం విదితమే. అయితే వాటిని నిలపడం వల్ల పక్కన బస్‌స్టాప్ ఉన్నప్పటికీ వాడుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. దాంతో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచనలతో గురువారం ఉదయం అక్కడ నిలిపి ఉంచిన అంబులెన్స్ వాహనాల యజమానులను, డ్రైవర్లను పిలిచి వారితో మాట్లాడి, అన్ని అంబులెన్స్‌లను అక్కడినుండి తీసివేయించినట్టు ఇన్‌స్పెక్టర్ యస్. భాస్కర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి సహకారంతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించినట్టు చెప్పారు. సంగారెడ్డి బస్‌డిపో మేనేజర్ సహకారంతో అక్కడ బస్‌స్టాప్ సూచిక బోర్డ్, అదేవిధంగా సంగారెడ్డి పట్టణ ప్రజలకు అవగాహన కోసం తాత్కాలిక కంట్రోలర్‌ను కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కాబట్టి ప్రజలు ఈ బస్‌స్టాండ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో 2కె రన్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అధ్వర్యంలో నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలోని పంచగామ కమాన్ నుంచి రాజీవ్ గాంధీ చౌక్ వరకు గురువారం 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు అరుణ్, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్షిరాం, మాజీ నాయకులు సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్‌సింగ్ లాంటి అనేక మహానుభావుల చరిత్రను విద్యార్థులకు తెలియనియకుండా కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరకంగా భగత్‌సింగ్ పోరాడి అతి చిన్న వయసులోనే ఉరికంబన్ని ముద్దాడాని గుర్తు చేశారు. భగత్‌సింగ్ ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. డ్రగ్స్‌కి, మత్తుకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ రెడ్డి, అరవింద్, రాజు, కార్తిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

స్టాండర్డ్ గ్లాస్ పరిశ్రమలో ప్రమాదం

- కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలో గల స్టాండర్డ్ గ్లాస్ పరిశ్రమలో గురువారం ప్రమాదం సంభవించి ఫాజిల్ అనే కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతని చేయి విరిగిందని, కాలికి తీవ్ర గాయాలయ్యాయని పలువురు కార్మికులు తెలిపారు. కాగా అంబులెన్స్ సౌకర్యం కూడా లేకపోవడం, పరిశ్రమలో భద్రతా చర్యల డొల్లతనం వల్ల కార్మికులు ప్రమాదానికి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా బాధితుడు ఫాజిల్‌ను ఆటోలో హైదరాబాద్ సూరారంలో గల ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్టు స్థానిక కార్మికులు తెలిపారు.

కార్మికుల ప్రాణాలతో చెలగాటం..

జిన్నారం మండల పరిధిలోని వివిధ పారిశ్రామిక వాడల్లో గల పరిశ్రమల్లో భద్రతా చర్యలు డొల్లతనం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలుసార్లు కార్మికుల ప్రాణాలకే ప్రమాదం వాటిల్లుతున్నదని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టాండర్డ్ క్లాస్ ప్రమాద నేద్యంలో భద్రతాపరమైన చర్యల్లో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించే పరిశ్రమలపై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక వర్గాలు విజ్ఞప్తి చేశాయి.

ఆదమరిస్తే అంతే సంగతి..

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం గ్రామంలో స్థానిక ట్రాన్ ఫార్మర్‌కు కనీసం రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఘటనలో ప్రజలు ప్రాణాలు కోల్పో తుండగా భారీ పశువులు సైతం మృత్యువాత పడుతు న్నాయి. అయితే ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్ట్ కోసం ప్రజలు సొంతం గా రూ.18 వేల సాయం చేశా రు. కానీ ప్రజాప్రతినిధులు వాటికి లెక్కలు చూపించ కుండా స్థానిక ప్రజా ప్రతినిధుల, ప్రజల జీవితాలతో చెలగా టమా డుతున్నారని స్థానికులు మండిపడుగుతన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.



పోలింగ్ శాతంలో జిల్లాను ప్రథమ స్థానంలో చేర్చాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెదక్

లోకసభ ఎన్నికల్లో పోలింగ్ శాతంలో మెదక్ జిల్లాను మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వీప్ అధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫారం 6, లేదా ఓటర్ హెల్ప్ లైన్ ఆప్ ద్వారా నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకొని ఉత్సాహంగా ఓటు వేసి జిల్లాలో మెరుగైన పోలింగ్ నమోదుకు కృషి చేసినందుకు అభినందించారు. కళాశాలలో విద్యార్థులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీడబ్ల్యుఓ బ్రహ్మాజీ, జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్



సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన పట్లోళ్ల కొండల్ రెడ్డికి అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.10 లక్షల ఎల్ఓసిని గురువారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవుల రాజిరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సువాసిని రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, నాయకులు రామా గౌడ్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌గా మామిళ్ళ జ్యోతి

- 17 మంది సభ్యులలో 11 మంది హాజరు
- కోరం ఉండడంతో ఎంపిక నిర్వహించిన ఆర్డీవో జయ చంద్రారెడ్డి
- పదిమంది సభ్యుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎంపికైనట్టు ప్రకటించిన ఆర్డిఓ




నవతెలంగాణ-మనోహరాబాద్

తూప్రాన్ మున్సిపల్‌ను ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సొంత నియోజకవర్గంలోని మునిసిపల్‌కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిళ్ళ జ్యోతి కృష్ణ పది మంది సభ్యుల మద్దతుతో చైర్ పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తూప్రాన్ మున్సిపల్‌లో గత రెండు నెలలుగా జరిగిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా సభ్యుల కోరంతో జరిగిన చైర్‌పర్సన్ ఎన్నికతో ఉత్కంఠకు తెరపడింది. తూప్రాన్ మున్సిపల్‌లో 16 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో పదిమంది కౌన్సిలర్లు చైర్మన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన విషయం విధితమే. కాగా గత 6న జరిగిన అవిశ్వాస ఓటింగ్‌లో నెగ్గడంతో గతంలో ఉన్న చైర్మన్‌ను తొలగించి వైస్ చైర్మన్‌గా ఉన్న శ్రీనివాసును ఇంచార్జ్ చైర్మన్‌గా నియమించారు. అలాగే చైర్మన్ ఎంపిక కోసం ఎన్నికల కమిషన్‌కు పంపడంతో వారి ఆదేశాల మేరకు గురువారం తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, కమిషనర్ ఖాజా మహినుద్దీన్‌ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఎంపీకను చేపట్టారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశానికి ముందుగా ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి హాజరయ్యారు. 11:30 గంటల వరకు కూడా కౌన్సిలర్లు హాజరు కాలేదు. అనంతరం 11:45 గంటల వరకు ఒక్కొక్కరుగా పదిమంది సభ్యులు హాజరయ్యారు. దాంతో ఆర్డీవో జయ చంద్రారెడ్డి కోరం సభ్యులు హాజరవడంతో ఎంపిక ప్రక్రియను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ముందుగా చైర్మన్ అభ్యర్థికి ప్రతిపాదనలు చేయాలంటూ తెలపడంతో కౌన్సిలర్ జిన్నా భగవాన్ రెడ్డి నాలుగో వార్డ్ సభ్యురాలు మామిళ్ళ జ్యోతి కృష్ణను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నట్టు తెలిపారు. అనంతరం జ్యోతి కృష్ణను బలపరుస్తున్నట్టు కోడిపాక నారాయణ గుప్తా తెలిపారు. అనంతరం ఎలాంటి ప్రతిపాదనలు రాకపోవడంతో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా మామిళ్ళ జ్యోతి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. చైర్ పర్సన్‌గా ఎంపికైన మామిళ్ళ జ్యోతి కృష్ణతో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ప్రమాణయ స్వీకారం చేయించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చైర్‌పర్సన్‌గా ఎంపికైన మామిళ్ళ జ్యోతి కృష్ణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నందాల శ్రీనివాస్, జిన్నా భగవాన్ రెడ్డి, చింత రవీందర్ రెడ్డి, చెలిమెల ప్రియాంక, బాణాపురం రాజు, ఆర్ శ్రీశైలం గౌడ్, జమాల్పూర్ లక్ష్మి, పల్లెర్ల జ్యోతి, కోడిపాక నారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



నవ తెలంగాణ-నర్సాపూర్

హత్నూర మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామా నికి చెందిన సుమారు 40 మంది బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సువాసిని రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, కృష్ణ, మల్లేశం గౌడ్, నాయకులు అశోక్, రామాగౌడ్, మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, శివకుమార్, రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పోచ గౌడ్, నర్సింలు, నరేందర్, కృష్ణ, విష్ణు, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటే

మూడోసారి కూడా మోడియే ప్రధాని
మెదక్ పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు



నవ తెలంగాణ-హవేలి ఘనపూర్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనని దేశంలో మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ విజయం ఖాయమని మెదక్ బీజేపీ పార్లమెంటు పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా మెదక్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమని, దేశమంతా నరేంద్ర మోడీ గాలి వీస్తున్నదని, రామ మందిరం నిర్మాణమే నిదర్శనమన్నారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు. సరదన గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకలు ఎల్ నరసింహారావుతో పాటు దాదాపు 30 మంది బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ రెడ్డి, నిజాంపేట జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి, మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరిణిత, జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చురాజు పల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కడ దేవి మధుసూదన్, సీనియర్ నాయకులు శ్రీ పాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్, శంకర్ ముక్క సుధాకర్. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఎన్ పిఆర్డి జిల్లా ఉపాధ్యక్షులు గౌతం



నవతెలంగాణ-మెదక్

మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎన్ పిఆర్డి జిల్లా ఉపాధ్యక్షులు గౌతం పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని కేవలం కిషన్ భవన్‌లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులకు సరైన ఉపాధి లేక అనేకమంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అలాగే 2016 వికలాంగుల హక్కు పరిరక్షణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మహిళలకు వికలాంగుల బంధు ప్రకటించి, దానిని అమలు చేయాలన్నారు. స్వయం ఉపాధి కోసం నిరుద్యోగ వికలాంగుల కోసం ప్రతి మండలానికి 25 యూనిట్లు కేటాయించి రూ.5 లక్షలు వరకు ఆర్థిక సాయం చేయాలన్నారు. ప్రతి నెల సదరన్ క్యాంప్ ఏర్పాటు చేసి 21 రకాల వైకల్యాన్ని ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గ, యశోద, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ దివాస్




నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలోని 3వ సెంటర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీ, బాలింతలకు ఆహారం తీసుకోవడంలో, ఆరోగ్య పరీక్షలు చేసుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. శ్రీమంతం, అన్నప్రాసన వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ డి.రాజమణి, ఆయా జయమ్మ, తల్లులు నవ్య పూజ, రేవతి, శివాని, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతిల సంఖ్యను పెంచాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-కొల్చారం



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతిల సంఖ్యను పెంచాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం వైద్యురాలు హర్షితను కలిసి ఆస్పత్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే వైద్య సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం సంగాయపేట గిరిజన తండాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ గఫ్ఫార్ మియా, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమంగా మద్యం, డబ్బు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

రూ. 50 వేల నగదు మాత్రమే ఉండాలి
తూప్రాన్ డీఎస్పి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి అన్నారు. గురువారం చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ చేశారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఒక వ్యక్తి రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, చిలిపిచేడ్ ఎస్సై మహబూబ్, సిబ్బంది పాల్గొన్నారు.

కానరాని పైతర పంచాయతీ కార్యదర్శి

- సమస్యల పరిష్కారంలో ప్రజల సతమతం
- ఎవరికి విన్నవించాలో తెలియని దుస్థితి



నవతెలంగాణ- కొల్చారం

సర్పంచుల పదవీకాలం ముగియడంతో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ప్రత్యేక అధికారులచే పరిపాలన కొనసాగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రత్యేక అధికారులను నియమించారు. కొల్చారం మండలం పైతర గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఇటీవల బదిలీ కావడంతో గ్రామస్తులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి ఏర్పడింది. బదిలీ అయి దాదాపు నెల రోజులు కావస్తున్నా నేటికీ తమ అధికారి ఎవరనేది తెలియడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుంచి ఇప్పటివరకు తమ గ్రామానికి ఇన్చార్జిగా ఎవరు కొనసాగుతున్నారో, ప్రత్యేక అధికారిగా ఎవరు ఉన్నారో తెలియకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామంలో మురికి కాలువల్లో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి దోమలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా చెత్త కుప్పలతో గ్రామం కంపు కొడుతుందని ఆరోపించారు. నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క అధికారి గ్రామానికి వచ్చి తమ సమస్యలను తెలుసుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి తమ సమస్యలపై స్పందించాలని కోరారు.



అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం : ఎస్సై నవత గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో రామయ్య పల్లి గ్రామంలో గత రెండు రోజుల క్రితం అనుమానస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై నవత గౌడ్, మృతుడి సోదరుడు అరిగే శ్రీహరిల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రామయ్య పల్లె గ్రామానికి చెందిన అరిగే నరసమ్మ, రాములు దంపతుల కుమారుడు అరిగే కుమార్ గత రెండు రోజుల క్రితం అనుమానస్పదంగా చనిపోయాడు. అరిగే కుమార్ వివాహం చేసుకొని రామయ్య పల్లె గ్రామంలో తల్లి నరసమ్మతో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు. గత పది సంవత్సరాల క్రితం భార్య విడిపోయి తల్లిగారి ఇంట్లోనే ఉంటుంది. భార్యలేక అమ్మతో ఒంటరి జీవనం సాగిస్తుండేవారు. అరిగే కుమార్ సోదరుడు శ్రీహరి బతుకు తెరువు కోసం హైదరాబాద్ మియాపూర్‌లో భార్య పిల్లలతో కలిసి ఉంటున్నాడు. గ్రామంలోని ఒక వ్యక్తి మీ తమ్ముడు ఓ పురిగుడిసెలో శవమై పడి ఉన్నాడని శ్రీహరికి ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో గ్రామానికి చేరుకున్న శ్రీహరి తన తమ్ముడు కుమార్ అనుమానస్పదంగా మరణించి ఉన్నాడని తెలిపారు. మృతుడి అన్న శ్రీహరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామ నిర్వహించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నవత గౌడ్ తెలిపారు. గురువారం క్లూస్ టీం జాగిలాలు, పోలీస్ సిబ్బందితో ఎస్ఐ విచారణ చేపట్టారు.

శ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర క్షేత్ర 20వ వార్షికోత్సవం

- శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణోత్సవం
- ప్రత్యేక పూజలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి
- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి
- మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు
- నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలో శ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర క్షేత్ర 20వ వార్షికోత్సవం గురువారం పూజారులు కాసుల హరిరంజన శర్మ కాసుల రఘు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండురంగ (విఠలేశ్వర) స్వామికి ఒడిబియ్యాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితుల మధ్య భాజభజంత్రీల మధ్య హనుమాన్ భజన మండలి మాసాయిపేట వారి ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపు, హరికథ గేయ వాల్మీకి రుక్మా పట్ల నరసింహస్వామి వారిచే హరికథ, అనంతరం తీర్థప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారికి పూజారులు శాలువలతో సన్మానించి పాండురంగ స్వామి ప్రతిమను బహుకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రమేష్ గౌడ్, పడిగ నరసింహులు, తాజా మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్, మాజీ సర్పంచి నాగరాజ్, పిఎసిఎస్ డైరెక్టర్ నరసింహులు, స్టేషన్ శ్రీనివాస్, స్టేషన్ మాసాయిపేట్ తాజా మాజీ సర్పంచ్ నర్సింలు, పకీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఫౌండేషన్ సాయం

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 61 వ కార్యక్రమంగా మున్సిపాలిటీ పరిధిలో ప్రజ్ఞాపూర్ 3 వ వార్డుకు చెందిన మర్కటి బాలరాజు కుటుంబాన్ని ఆదుకున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మర్కంటి బాలరాజు ఇటీవలే గుండె సంబంధిత వ్యాధితో చనిపోగా అతనికి ఎలాంటి ఆస్తిపాస్తులు గానీ, ఇల్లు గానీ లేవు అని, అయనకు భార్య స్వరూప, పిల్లలు అశ్వత,సుశీత వీణ ఉన్నారని ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చినట్లు వారు తెలిపారు. ఫౌండేషన్ దృష్టికి గుంటుకుశ్రీనివాస్ తీసుకోరాగా, వారికి ఫౌండేషన్ తరపున.రూ 3500 నిత్యావసర సరుకులు, రూ 11500 నగదును మొత్తంగా రూ 15,000 విలువ గా సహాయము చేయమని వారు చెప్పారు. కార్యక్రమంలో అధ్యక్షులు గుర్రం తులసీదాస్, ఉపాధ్యక్షులు కొండాపురం యాదగిరి, కోశాధికారి దొంతుల ఆనంద్ , సభ్యులు గుంటుకు శ్రీనివాస్,టెంట్ నర్సింలు, నాగపురి రమేష్, పెదూరి శ్రీనివాస్,యాట ఆంజనేయులు, మంగళంపల్లి సత్యనారాయణ,తిగుల్ల కేశవ్, జాల మల్లేశం గ్రామానికి చెందిన రొట్టెల శ్రీనివాస్ ,శ్రీరామ్ కష్ణ,పెర్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు
ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలి
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మెదక్ జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలోని పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో పరీక్షలు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, అధికారులు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని స్పష్టం చేశారు. త్రాగునీరు, విద్యుత్ సమస్య రాకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఓఆర్ ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కలెక్టర్ వెంట మెదక్ ఆర్డీఓ రమాదేవి, తహశీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

చెరువులో దిగి వ్యక్తి మృతి



నవతెలంగాణ - ములుగు

తాగిన మత్తులో చెరువులో దిగి మృతి చెందిన సంఘటన ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడియాలలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామానికి చెందిన పర్వతం స్వామి చిత్తు కాగితాలు ఏరుకొని వాటిని అమ్మగా వచ్చిన డబ్బులతో జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే రోజు మాదిరిగానే బుధవారం చిత్తు కాగితాలు ఏరుకొని వాటిని అమ్మగా వచ్చిన డబ్బులతో మద్య తాగి, మద్యం మత్తులో పక్కనే ఉన్న ఆర్అండ్ఆర్ కాలనీ మామిడాల సాయి చెరువుకుంటలో స్నానం చేయడానికి దిగి బయటకు రాలేదు. విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో బుధవారం రాత్రి వెతకగా అతని ఆచూకీ లభించలేదు. గురువారం 10 గంటల సమయంలో మృతుడు శవమై చెరువులో తేలియాడాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు

23న నిజాంపేట తైబజార్ వేలం

నవ తెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఈ నెల 23న ఉదయం 10.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి నర్సింలు తెలిపారు. గ్రామ ఇన్చార్జి అధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ తైబజార్ వేలం పాటలో పాల్గొనే వారు సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.10 వేలు ముందుగా చెల్లించాలన్నారు. ఏప్రిల్ 1వ తేది నుంచి 2025 సంవత్సరం మార్చి 31వ తేది వరకు తైబజార్ కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ నిబంధనలకు లోబడి డబ్బులు వసూలు చేయాలన్నారు. వేలంలో పాల్గొనే వారికి స్థిరాస్తులు ఉండాలని, వాటిపై ఎలాంటి బ్యాంకు అప్పులు ఉండకూడదన్నారు. ప్రభుత్వము నిర్ణయించిన టార్గెట్ కంటే తక్కువగా వేలంలో పాట పాడిన యెడల రద్దుచేసి మూడుసార్లు వేలం వేయడం జరుగుతుందని తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు శుభాకాంక్షలు

నవతెలంగాణ - ములుగు



ములుగు మండల నాయకులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు న్యల పల్లి బాబు ములుగు మండల్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం రాజు యాదవ్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు నయముద్దీన్ ములుగు మండల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎర్ర వీరేశం కొట్యల్ టి రవి తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



నవ తెలంగాణ - సిద్దిపేట

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీఎన్జీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి అన్నారు. సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ దృష్టి కి తీసుకెళ్తామని వారు అన్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, ఎన్నికల సమావేశం పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో బుధవారం రాత్రి జరిగింది. హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలనే అంశం రాష్ట్ర నాయ కుల దృష్టికి తీసుకెళ్తామని, టీఎన్జీవో సంఘం అంటే క్రమశిక్షణ కలిగినటువంటి సంఘమని ఆయన అన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా సామల సత్యనారాయణ, కార్యదర్శిగా రాజు, అసోసియేట్ అధ్యక్షులుగా బి గణేష్, కోశాధికారిగా నదీమ్ ను ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మమ్మద్ గౌస్, ఎలక్షన్ అధికారిగా నిమ్మ సురేందర్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు జరిగే తీరును పరిశీలించారు. చేయాల్సిన పనుల గురించి సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్‌కు సూచించారు. వర్షాల మూలంగా ఎక్కడ కూడా చెత్త పేరుకు పోవద్దని, మురికి కాలువలు శుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డులకు సంబంధించిన సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

నిద్రపోతున్న నిఘా నేత్రాలు...!

- జనసంచార ప్రాంతాల్లో ఇదే పరిస్థితి
- దొంగతనాల విచారణకు ఆటంకం

నవతెలంగాణ - దౌల్తాబాద్

దౌల్తాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమర్చిన సీసీ కెమెరాలు కొద్దిరోజులుగా పనిచేయడం లేదు. నిఘా నేత్రంగా పనిచేయల్సిన సీసీ కెమెరాలు నిద్రావస్థలో వెక్కిరిస్తున్నాయి. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఆర్భాటంగా ఏర్పాటు చేశారు. కానీ, 90శాతం కెమెరాలు నిర్వహణ లోపంతో నిరూపయోగంగా మారాయి. ప్రతీ కదలికను పర్యవేక్షించాల్సిన సీసీ కెమెరాలు నిద్రావస్థలో చేరాయి. అడపాదడపా మినహా మరెక్కడా పనిచేయడం లేనట్లుగా స్పష్టమవుతోంది.

దొంగతనాలకు ఆస్కారం

జిల్లాలో ఇటీవల దొంగల బెడద ఎక్కువైంది. పట్టపగలే ఇండ్లు,దుకాణాల తాళాలు పగలగొట్టి నగదు, ఆభరణాలను అపహరిస్తున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. అయితే దొంగలను పట్టుకోవడంలో మాత్రం జాప్యం జరుగుతోంది. ఇందుకు సీసీ కెమెరాలు నిరూపయోగంగా మారడం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. సీసీ కెమెరాల నిర్వహణ సక్రమంగా ఉంటే దొంగతనాలు చేయడానికి సైతం తర్జనభర్జన పడే పరిస్థితి ఉండేది. కానీ యథేచ్ఛగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. జిల్లాలోని చాలాచోట్ల ఇటీవల దొంగతనాలు జరగడమే ఇందుకు నిదర్శనం. ప్రధాన రహదారులపై మినహాయిస్తే గ్రామాలు, పట్టణాలు, వార్డుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు స్తంభాలపై వెక్కిరిస్తున్నాయనే చెప్పాలి.

సీపీ దృష్టిసారిస్తేనే

జిల్లా నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనురాధ తనదైన ముద్ర వేస్తున్నారు. అక్రమ దందాలపై ఉక్కుపాదం మోపుతూ అక్రమార్కులకు సవాల్ విసురుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలోనూ అన్ని కోణాల్లో పర్యవేక్షిస్తున్నారు. అయితే సీసీ కెమెరాల నిర్వహణపై ఆమె ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలకు మరమ్మతు చేయించడం, కొత్త కెమెరాలను ఏర్పాటు చేయడంలో చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో ఏర్పాటు చేసినట్లుగానే



దాతలు, ప్రజాప్రతినిధుల సహకారంతోనైనా క్షేత్రస్థాయిలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడతాం



శ్రీరామ్ ప్రేమ్ దీప్, ఎస్సై,దౌల్తాబాద్

మండల పరిధిలో అక్కడక్కడ సీసీ కెమెరాలు పనిచేయడం లేదు వీటి నిర్వహణ, పునరుద్ధరణ కోసం ప్రయత్నం చేస్తాం. వ్యాపారస్తులు, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి వీటి మరమ్మతు, నిర్వహణ అంశాలను చర్చిస్తాం. వీలైనంత త్వరగా దాతల సహకారంతో సీసీ కెమెరాలు మరమ్మత్తులు చేయిస్తాం.దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఉంది.

ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరి









నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని జాగృతి మండల సమైక్య కార్యాలయంలో అంగన్వాడి ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రామ్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, ఏపీఎం బాబురావు, సిబిఓ ఆడిటర్ ప్రసాద్, సీసీలు సిద్ధి మల్లయ్య, ప్రేమలత, మహేందర్, నరసయ్య, ఎమ్మెస్ అధ్యక్షులు నవనిత, కార్యదర్శి నిర్మల, వివో అధ్యక్షురాలు అంగన్వాడి టీచర్లు దొమ్మాట యాకమ్మ, టి, దుర్గ లతా, ఎస్. మౌనిక, బి. భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఆహారం పౌష్టికాహారమని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ రమాదేవి కోరారు..గురువారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు సెక్టార్ పరిధిలోని చింతమడక గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు సీమంతాలు చేశారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన మరియు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ వసంత, పోషణ అభియాన్ అధికారి శ్రీనివాస్ , రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సీడీపీఓ జయమ్మ అన్నారు. గురువారం గండిపల్లి సెక్టార్ లోని మల్లంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ జయమ్మ హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలి అంటే తప్పనిసరిగా ఆకుకూరలు, తృణధాన్యాలు, పండ్లు తీసుకోవాలని అన్నారు. పుట్టే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సర్వర్ నాయక్, ఉపాధ్యాయురాలు సుమలత, అంగన్వాడీ టీచర్స్ షమీన, శోభలత, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- రాయపోల్

రాబోయేతరం ఆరోగ్యవంతంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలని గజ్వేల్ ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ సరిత అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల వైద్యాధికారి డా.మహరాజ్,ఎస్ఐ రఘుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం,రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు బొమ్మలు వేయించడం,మాట్లాడించడం, ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. సబ్ సెంటర్ లెవెల్ లో బాలింతలకు, చిన్నారులకు హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు. రక్తహీనత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలను అందిస్తామని, రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆహారంగా అందిస్తామని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన, గర్భిణీ స్త్రీలకు సీమంతం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్వో శ్రీనివాస్,హెల్త్ సూపర్వైజర్ వినోద, ఐసీడీఎస్ సూపర్వైజర్ షబాన,కేజీబీవీ ఎస్ఓ సుగంధ లత,పోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ కిరణ్ పాండే,ఏఈవో ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి శివకు మార్,అంగన్వాడి టిచర్లు, గర్భిణీ స్త్రీలు,బాలింత స్త్రీలు,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అభివృద్ధి

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట/సిద్దిపేటరూరల్



ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు జరుగుతుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం నారాయణ రావుపేట మండలం గుర్రాల గొంది గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి హరికృష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్మా రామచంద్రం, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, సేవాదళ్ స్టేట్ జనరల్ సెక్రటరీ నాయిని నర్సింహా రెడ్డి,మాజీ సర్పంచ్ మట్ట నర్సయ్య, మంద పాండు, రామస్వామి, యాదగిరి, వెంకట్ రెడ్డి ,శ్రీలత,దుర్గవ్వ, మనవ్వ పాల్గొన్నారు.

టెలిఫోన్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ- గజ్వేల్



స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో పీస్ ఫోరం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సెల్ ఫోన్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ హెచ్. దయానంద్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ ల వినియోగం బాగా పెరిగిపోయిందని, రెండు మూడు సంవత్సరాల వయసున్న పిల్లల నుండి 85 సంవత్సరాల వరకు వాడుతున్నారని అన్నారు. ఫోన్ నెంబర్ కూడా బ్యాంకులకు ఆధార్ కార్డుకు పాన్ కార్డుకు ఓటర్ ఐడి కార్డుకు , రేషన్ కార్డుకు అనుసంధానం చేయడం వలన పనులు సులువుగా అవుతున్నాయన్నారు. దానితోపాటు సైబర్ నేరాలు కూడా బాగా పెరిగాయని వివరించారు. సెల్ ఫోన్ కు వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్త సీఈఓ బండారు అశోక్ వర్ధన్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ వచ్చే మెసెజ్‌లకు రెస్పాండ్ కావద్దని, మొబైల్ కి వచ్చే లింకులు కూడా లింక్ చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి , విశ్రాంతి ఉద్యోగుల కార్యదర్శి నాగేశ్వరరావు , దేవరపల్లి రాజారాం,జంగం రమేష్, దయానంద, వై నర్సింలు, మహబూబ్ రెడ్డి, కిష్టారెడ్డి, హుస్సేన్, లింగారెడ్డి, మధుసూదన్ రావు, శ్రీమతి ప్రియాంక, షకీరా ... తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సామాజిక వర్గానికి పెద్దపీట

గజ్వేల్ నేతలతో సీఎం రేవంత్

నవతెలంగాణ -గజ్వేల్



కమ్మ సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తామని అందులో కూడా పేదలు ఉన్నారని వారందరిని ఆదుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ నియోజకవర్గం చెందిన కమ్మ సామాజిక వర్గం చెందిన కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలిసిన సందర్భంలో పై విధంగా అన్నారు. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు గజ్వేల్ లో కమ్మ సామాజిక భవనాన్ని ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని తాను స్పందిస్తానని గజ్వేల్ కు ప్రత్యేక గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకులు వేముల వెంకటేశ్వరరావు, ప్రసాద్, కొల్లూరు సత్యం, కంటి సుభాష్ చంద్రబోస్ తదితరులు ఉన్నారు.

వివో బయోటిక్ పన్నులు చెల్లింపు

మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య

నవతెలంగాణ- గజ్వేల్



వివో బయోటిక్ పరిశ్రమ పన్నులు చెల్లించినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. గురువారం పరిశ్రమకు సంబంధించిన యజమాని రూ 7,48,234 చెల్లించినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన తెలిపారు. ఆర్థిక సంవత్సరం 9 రోజులే ఉన్నందున గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ ఇంటి పన్ను త్వరగా చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అందరి సహకారంతోనే మున్సిపల్ అభివృద్ధి జరుగుతుంద ని ఆయన చెప్పారు.

శ్రీ సంతోషిమాత దేవాలయ హుండీ లెక్కింపు

నవ తెలంగాణ - సిద్దిపేట



పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయ హుండీ లెక్కింపు చేయగా హుండీ ఆదాయం రూ.1,76,177 వచ్చినట్లు ఆలయ చైర్మెన్ మాంకాల నవీన్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సంతోషిమాత దేవాలయములో ఉన్న 5 హుండీలు గత సెప్టెంబర్ 30 నుండి 2024 మార్చి 21 వరకు 174 రోజులకుగాను లెక్కింపు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు గ్రేడ్ వన్ కార్యనిర్వహణాధికారి రవి కుమార్, శ్రీ శరభేశ్వరస్వామి స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి విశ్వనాథ్ శర్మ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కళ్యాణి, సత్యం గౌడ్ ,ఎక్స్అఫిషియో సభ్యులు శాకం మధుసూధన్ శర్మ, శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు, మాత మండలి సభ్యులు, పూర్వ ధర్మకర్త మాధురి, సిబ్బంది శంకర్, వాసు, సహ అర్చకులు విజయ్ కుమార్, పాండే, భక్తులు పాల్గొన్నారు.

అంకితభావం,క్రమశిక్షణ లక్ష్యాలను సాధిస్తుంది

-ప్రముఖ విద్యావేత్త మధుసూధన్ రెడ్డి సూచన

-ఆదర్శ విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రతి ఒక్కరిలో అంకిత భావం, క్రమశిక్షణ అంశాలు కీలకమైనవని వాటిని పట్టుదలతో పాటిస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళశాల మాజీ ప్రధానాచార్యులు ప్రముఖ విద్యావేత్త మధు సూధన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయ ప్రధానాచార్యులు హర్జీత్ కౌర్ అధ్వర్యంలో విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడే అయా ఉన్నత చదువులపై అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ అవగాహన సదస్సుకు విద్యావేత్త మధుసూధన్ రెడ్డి, గణిత స్రామాట్ పుల్లూరీ ప్రభాకర్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరా చారి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,భవిష్యత్తులో ఎంచుకునే ఉన్నత చదువుపై అవగాహన కల్పించారు.అనంతరం ముఖ్య అతిథులను హర్జీత్ కౌర్ శాలువా కప్పి సన్మానం చేశారు.పాఠశాల బోధన సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని దామర కుంట గ్రామానికి చెందిన మంగలి నర్సమ్మ గురు వారం అనారోగ్యంతో మృతి చెందింది. బిజెపి మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, బాధిత కుటుంబానికి పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు నర్సింలు,వెంకటేష్, పత్తి మహేష్, తదితరులున్నారు.

పార్లమెంటులో కాంగ్రెస్ సత్తా చాటుతుంది

నవ తెలంగాణ -గజ్వేల్



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని కాంగ్రెస్ అభ్యర్థికి నియోజకవర్గంలో నుంచి భారీ మెజార్టీ తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ నేత అజ్గర్ అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.

హామీలను అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలి

గజ్వేల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ సురేష్

నవతెలంగాణ- గజ్వేల్



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గజ్వేల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ సురేష్ విమర్శించారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోతుందని ఆయన అన్నారు. ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాత కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానం పై బిజెపి జెండాను ఎగరవేస్తామని పార్టీ అభ్యర్థి రఘునందన్ రావుని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

పెద్దమ్మ పెద్ద రాజుల కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పెదరాజుల కళ్యాణాన్ని, ఈనెల 19 నుండి 23 వరకు జరిగే పెద్దమ్మ పండుగకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, గురువారం హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బీఆర్ఎస్ మద్దూరు, దూల్మిట్ట, మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్,మంద యాదగిరి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, సుందరగిరి స్రవంతి పరిసరాములు గౌడ్, దోమ బాలమణి బాలకృష్ణ, బర్మా రాజ మల్లయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు నల్ల బాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచులు గవ్వల గణేష్, బొద్దుల చంద్రమౌళి, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

పదో తరగతి పరీక్షలకు ఒకరు గైర్హాజర్

నవ తెలంగాణ- దుబ్బాక

పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, గురువారం జరిగిన ఇంగ్లీషు పరీక్షకు ఒకరు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ తెలిపారు.దుబ్బాక పురపాలిక పరిధిలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో 814 మంది విద్యార్థులకు 813 మంది హాజరుకాగా ఒకరు గైర్హాజరయ్యారని, అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట ఉన్నత పాఠశాలలో 107 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన వినయ్ కుమార్

నవ తెలంగాణ- దుబ్బాక



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం దుబ్బాక యూత్ జనరల్ సెక్రటరీ పడాల వినయ్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. యాదవ కార్పొరేషన్‌తో పాటుగా మరో 15 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ సర్కారుకే దక్కింద న్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ సర్కారు సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి,కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో నిరుపేద కుటుంబానికి చెందిన యాదగిరి అకస్మాత్తుగా బీపీ పెరిగి కాలు చేయి పడిపోయిందని అఖిల భారత జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షులు వడ్డేపల్లి లింగం అన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్ గ్రామంలో యాదగిరి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు..ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ యాదగిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఎస్సీ కమిషన్‌ను కలిసిన గజ్వేల్ నేతలు

నవతెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియమించిన ఎస్సీ కమిషన్ గా నియమితులైన ప్రీతం ను గురువారం గజ్వేల్ మండలం కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు. ఎస్సీలకు ప్రభుత్వం మంచి గుర్తింపు ఇస్తుందని పార్టీని నమ్ముకొని ఉన్నవారికి నామినేటెడ్ పదవులు పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఎస్సీ కమిషన్ గా నియమితులైన ప్రీతం కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్దాల కాలంగా శ్రమిస్తున్నారని ఆయన శ్రమకు తగ్గ ఫలితం దక్కిందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి అధిష్టానం ఎప్పటికైనా గుర్తిస్తుందని ఆయన న్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇతర పార్టీల వారిని ఆకర్షిస్తున్నాయన్నారు.

మహిళా మోర్చా జిల్లా కమిటీ నియామకం

నవ తెలంగాణ-సిద్దిపేట : బీజేపీ మహిళా మోర్చా సిద్దిపేట జిల్లా కమిటీని నియమించినట్టు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా సురేషన్ రెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా గిరి జ్యోతి రెడ్డి, కాటం భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఎంగారి నవ్య, స్వరూప, మేక ఉమ, సకినాల రాణి, కోశాధికారిగా మంజుల, కార్యదర్శులుగా చైతన్య, ఆలేటి రేవతి, గోపరి సుమతి, అధికార ప్రతినిధులుగా మాంకల లత, సత్యవతి నియామకం అయినట్టు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడమే లక్ష్యం

నవ తెలంగాణ- రాయపోల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేస్తారని దానిలో భాగంగానే పార్టీని బలోపేతం చేయడం కోసం నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని బీజేపీ రాయపోల్ మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.బీజేపీ పార్టీ రాయపోల్ మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, సంతోష్ రెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నామసాని స్వామి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొంగరి స్వామి,ఎస్సీ మోర్చా అధ్యక్షులు టెంకంపేట నర్సింలు, మండల కార్యవర్గ సభ్యులు వీరాచారి,మహేష్,అశోక్, శ్యామ్ రావు, సత్యపాల్ రెడ్డి లను నియమించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్,బీజేపీ మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి, బీజేవైఎం సుకేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ స్వామి, తిరుపతి రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీను, గణేష్, కనకయ్య, ప్రవీణ్, బాల కృష్ణ, స్వామి, నాగరాజు,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియుని ఇంటి ముందు మహిళ ధర్నా



నవ తెలంగాణ - సిద్దిపేట

తనను ప్రేమించి ఒక బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత మోసం చేశాడని సిద్దిపేట మండలం ఇమాంబాద్ గ్రామానికి చెందిన అంబిగల్ల స్వాతి ప్రియుడు గొడుగు గణేష్ ఇంటి ముందు ధర్నా చేసింది. బాధితురాలు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గొడుగు గణేష్, అంబిగల్ల స్వాతి చాలా కాలంగా ప్రేమలో ఉన్నారు. నిందితుడు శారీరకంగా వాడుకొని, గర్భవతిని చేసి సంబంధం లేదని చెప్పడంతో, బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గతంలో ఫిర్యాదు చేసింది. కోర్టులో కేసు ఉండగానే నిందితుడు తండ్రి అయ్యాడు. ఆమె ఒక ఆడ శిశువుకు జన్మనిచ్చారు. డిఎన్ఏ టెస్టులు అన్నీ పూర్తి అయిన తర్వాత ఆ శిశువుకు తండ్రి అతనే అని రుజువు అయింది. ఇప్పుడు వివాహం చేసుకోమని అంటే ఇబ్బంది పెడుతున్నారని, తన శిశువుకు , తనకు ఆధారం చూపించాలని అంటున్నాడని తెలిపింది. మహిళా సంఘాల సహకారంతో, కుటుంబ సభ్యులతో కలిసి బాధితురాలు ప్రేమికుని ఇంటి ముందు బైటాయించింది.

హైనా దాడిలో గొర్రెల మృత్యువాత



నవతెలంగాణ-మద్దూరు

హైనా దాడిలో 18 గొర్రెలు మరణించగా, ఆరు గొర్రెలు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని లద్నూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన గెల్ల కొమురయ్యకు చెందిన గొర్రెల మందపై బుధవారం రాత్రి హైనా దాడి చేయడంతో 18 గొర్రెలు మృతి చెందగా, ఆరు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయని గ్రామస్తులు తెలిపారు. ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వై రాయుడు, మద్దూరు పశువైద్యాధికారి హరికృష్ణ లు ఘటనాస్థలానికి చేరుకుని మృత్యువా త పడ్డ గొర్రెలను పరిశీలించారు. హైనా దాడిలో గొర్రెలను కోల్పోయిన గొర్రెల కాపరి గెల్ల కొమురయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, రేబర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి కోరారు.

గ్రామపంచాయతీ కార్మికులకు అందని వేతనాలు

అధికారులు నిర్లక్ష్యంపై మండిపాటు

నవ తెలంగాణ - మిరు దొడ్డి

వేతనాలు అందక గ్రామపంచాయతీ కార్మికుల అవస్థలు పడుతున్నారు. పంచాయతీలో ఉన్నతాధికారులు మరియు సర్పంచులు మారడంతో డిఎస్కే పేరుతో కాలయాపన చేస్తుండటం పట్ల ఆగ్రహంగా ఉన్నారు. ఐదు నెలలైనా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అందకుపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు







అవుతున్నారు. మిరుదొడ్డి మండలంలో 20 గ్రామపంచాయతీలు ఉంటే వాటిలో ఎక్కడ కూడా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదు. నెల తరబడి వేతనాలు ఇవ్వకపోవడంతో పంచాయతీ కార్మికులు పస్తులు ఉండాల్సిన స్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రతి నెల వేతనాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్న గ్రామపంచాయతీ వ్యవస్థ తీవ్ర అధ్వానంగా మారింది. రాష్ట్రంలో మల్టీపర్పస్ విధానంతో ఉద్యోగ భద్రత కోల్పోయారని కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం ఐదు నుండి ఏడు నెలల బకాయిలు వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్య అమలు చేసి వాటితో పాటు వారికి పండుగ సెలవులు కూడా అందించాలని అన్నారు. ఎవరైనా పంచాయతీ కార్మికులు మరణిస్తే వారికి దహన సంస్కారం ఖర్చు నిమిత్తం 20000 రూపాయలు చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికుల కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నారు

గోపాలస్వామి, సిఐటియూ జిల్లా కార్యదర్శి



గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీఐటియూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శుల సమీక్షంలో తప్పనిసరిగా ప్రతినెల వేతనాలు పంచాయతీ కార్మికులకు అందించాలన్నారు. స్వచ్ఛభారత్ పేరుతో పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు కానీ వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు నిర్లక్ష్యం మూలంగా పంచాయతీ కార్యదర్శులు తీవ్రంగా ఇబ్బంది పాలు అవుతున్నారని తెలిపారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలన్నారు.

సాగు నీటికి అడ్డగింత

- డి2,డి3 కెనాల్ గేట్ల తొలగింపు
- కొండపాక ప్రాంతానికి వచ్చే • డి4 కెనాల్ కాలువ పూడ్చివేత
- కొండపాక పై వివక్ష • పట్టించుకోని స్థానిక నాయకులు
- ఎండిపోతున్న పంటలు • అయోమయంలో రైతులు





నవ తెలంగాణ - కొండపాక

సాగునీటి విషయంలో కొండపాక మండలం వివక్షకు గురవుతోంది. తపాస్ పల్లి రిజర్వాయర్ నిర్మించిన సమయంలో కొండపాక మండలంలోని గ్రామాల పరిసర ప్రాంతాలనుంచి వరంగల్ జిల్లా ప్రాంతానికి సాగునీటి కాలువలను నిర్మించారు. కానీ కొండపాక మండలానికి ఎలాంటి కాలువలను నిర్మించలేదు. కొండపాక మండలానికి సాగునీటి కాలువలను నిర్మించాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది . గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఈ ప్రాంత వాసులకు కలిసి వచ్చింది. దాంతో విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే 42 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ డిఫోర్ కెనాల్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. దాంతో కెనాల్ ను నిర్మించి మండలంలోని పలు గ్రామాల చెరువులకు ప్రతి ఏటా గోదావరి జలాలను నింపుతున్నారు. సాగునీటికి దోకా లేదని అనుకుంటున్న కొండపాక ప్రాంత రైతాంగానికి కష్టాలు మళ్ళీ మొదటికి వచ్చాయి.తిమ్మారెడ్డి పల్లి శివారులో కొండపాక మండలానికి సాగునీరు సరఫరా చేసే డి ఫోర్ కెనాల్ లో చేర్యాల తదితర ప్రాంతాలకు చెందినవారు మట్టి పోసి పూడ్చి నీరు సరఫరా కాకుండా చేశారు. అక్కడి ప్రాంత నాయకుల అండదండలతో కాలువ పూడ్చివేశారని కొండపాక మండల రైతులు ఆరోపిస్తున్నారు. డి2 డి 3 కాలువలకు ఏర్పాటుచేసిన గేట్లను ధ్వంసం చేశారు. దాంతో కొండపాక మండలానికి సాగునీరు రాకుండా పోయింది. వరి పంటలు పాలు పోసుకునే దశకు చేరుకున్నాయి. ఈ సమయంలోనే అధిక నీరు అవసరం ఉంటుంది.చెరువుల్లో నీరు లేకపోవడం, కాలువల ద్వారా నీరు రాక, దాంతో పాటు వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. రైతులు సాగుకు పెట్టిన పెట్టుబడులు చేతికి రావని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయంలో అధికారులు స్థానిక నాయకులు స్పందించి సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మా దృష్టికి వచ్చింది : అంజయ్య, డి ఈ ఈ

తపాస్ పల్లి రిజర్వాయర్డి ఫోర్ కెనాల్ నుంచి నీరు పోకుండా అడ్డంగా మట్టి వేసిన విషయం మా దృష్టికి వచ్చింది. తగు చర్యలు తీసుకుని చెరువులకు నీరు అందే విధంగా చూస్తాం. రైతులు ఆందోళన చెందవద్దు.

శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానంలో 54 వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం సుదర్శన లక్ష్మీ నరసింహ హెూమం, మహాపూర్ణాహుతి, కలశ ప్రొక్షన, ఆశీర్వచనం, లక్ష పుష్పార్చన పూజా, అన్నపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాస్, అధ్యక్షులు మాంకాల నవీన్ కుమార్‌లు మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నులపండుగగ జరుగుతున్నాయని, సాయంత్రం తిరువీధుల్లో స్వామి శ్రీ భూ నీలా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు పుల్లూరి శివకుమార్, యద శ్రీనివాస్, శ్రీనివాస్, అర్వపల్లి గౌరీశంకర్, మరియాల వీరేశం, జంబ కృష్ణమూర్తి, బిక్షపతి, ఐత రత్నాకర్ , కాపర్తి దుర్గయ్య, ఎంఆర్ ప్రవీణ్, మహేష్ , సంతోష్, రాజేంద్రప్రసాద్, శ్రవణ్, శశాంక్, మొనయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం



నవ తెలంగాణ -సిద్దిపేట అర్బన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయమని సిద్దిపేట జిల్లా ఎన్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కెమ్మసారం శ్రీనివాస్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అర్బన్ ప్రెస్ మీడియా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల జాతిని అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రులకు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎరుకల జాతి అభివృద్ధికి కొన్ని సంవత్సరాలుగా అహర్నిశలు కృషి చేస్తున్న విద్యావేత్త, మృదుస్వభావి, సేవాతత్పరుడు అయినా ఎన్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వాలువాయి ఉషా కిరణ్ ను ఏకలవ్య ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించి ఎరుకల జాతి అభివృద్ధికి తోడ్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ ఎల్లం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మ అశోక్, బండి యాదగిరి, బండి నర్సింలు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కెమ్మసారం శ్రావణ్ పాల్గొన్నారు.

బాలమల్లును పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ-మిరు దొడ్డి

అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చిన్న నిజాంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ కొలుపుల బాలమల్లు తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, ఉపాధ్యక్షులు గజబీంకార్ అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, చాట్లపల్లి బాల గౌడ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుర్ధోజి ప్రభాకర్ చారి, భూ%శీ%పల్లి భీమ్రావు, కొలుపుల గుట్టయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమటం మల్లేశం, ఉపాధ్యక్షుడు పల్లె అనిల్, భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చంద్రం, షేర్ పల్లి స్వామి, అక్కపల్లి పరమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ ఫారెస్ట్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు



నవ తెలంగాణ - సిద్దిపేట

వరల్డ్ ఫారెస్ట్ డే సందర్భంగా తేజ వనం ఆక్సిజన్ పార్కు లో విద్యార్థులకు వ్యాసరచన , ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు అందించినట్లు జిల్లా అటవీ అధికారి కే శ్రీనివాస్ తెలిపారు. అంతకు ముందు పార్కులో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అడవుల ప్రాధాన్యత గురించి విద్యార్థులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్రాధికారి విక్రముద్దీన్ , ఉప క్షేత్రాధికారి లింగమూర్తి, రవి కిరణ్, రేంజ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

హెర్బల్ ప్రొడక్ట్స్ కార్యాలయం ముందు బాధితుల ఆందోళన



నవ తెలంగాణ - సిద్దిపేట

బరువు తగ్గుతారు... అంతేకాకుండా హర్బల్ ప్రొడక్ట్స్ అమ్మి అదనపు ఆదాయం సంపాదించుకోవచ్చుననే నిర్వాహకుల మాయమాటలు నమ్మిన కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి. తాజాగా హర్బల్ ప్రొడక్ట్స్ నిర్వహకుల చేతుల్లో మోసపోయిన బాధితురాలు ఆత్మహత్య యత్నానికి పాల్పడగా..బాధితులు హెర్బల్ ప్రొడక్ట్స్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు.ఈ సంఘటన సిద్దిపేటలో గురువారం చోటు చేసుకుంది. బాధితురాలు స్వప్న భర్త రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...సమీన్ న్యూట్రిషన్ సెంటర్ పేరిట మాధవ్ అలియాస్ ముదాసర్, రాజు, మనిషాలు సెంటర్ ఏర్పాటు చేసి తమ సంస్థలో చేరి హెర్బల్ ప్రొడక్ట్స్ తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని, బరువు తగ్గుతారని చెప్పిన మాటలు నమ్మి మొదట సమీన్ న్యూట్రిషన్ సెంటర్ లో చేరి నెల రోజుల పాటు హెర్బల్ ప్రొడక్ట్స్ వాడింది. నిర్వహకులు మాటలు చెప్పి తన భార్య స్వప్నను హెర్బల్ న్యూట్రిషన్ సెంటర్ లో చేర్చుకున్నారని భర్త తెలిపాడు,. హర్బల్ ప్రొడక్ట్స్ అమ్మి అదనపు ఆదాయం సంపాదించుకోవచ్చని స్వయంగా సెంటర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించడంతో స్వప్న లక్ష రూపాయలు విలువ చేసే హెర్బల్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. డబ్బుల పెట్టుబడి విషయంలో వారించినా వినిపించుకోకుండా స్వప్న పెట్టుబడి పెట్టినట్లు వాపోయాడు. మరి కొన్ని హెర్బల్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేయాలని నిర్వాహకులు సూచించడంతో మోస పోయినట్లు గ్రహించిన స్వప్న నెలరోజుల క్రితం టాబ్లట్స్ వేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలుపుతూ స్వప్న రాసిన లేఖ బయట పడటంతో కుటుంబ సభ్యులు గురువారం ఉదయం రైతుబజార్ సమీపంలో న్యూట్రిషన్ సెంటర్ వద్ద ఆందోళన చేసి నిర్వాహకులను నిలదీశారు. దీంతో సెంటర్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని న్యూట్రిషన్ సెంటర్ నిర్వాహకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

సహకారం అందిస్తే సత్తా చాటుతాం



నవ తెలంగాణ - సిద్దిపేట

సైక్లింగ్ 20వ జాతీయ (సీనియర్, జూనియర్, సబ్ జూనియర్) మౌంటైన్ బైక్, సైక్లింగ్ ఛాంపియన్ షిప్ హర్యానాలోని పంచకులలో ఈ నెల 28 నుండి 31 వరకు జరగనున్నాయి. కాగా తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొనున్న జట్టులో సిద్దిపేట పట్టణంలోని ఖేలో ఇండియా సెంటర్ నుండి రవళి, హర్షిత , రిజ్వానా బేగం, అంకిత ఉన్నారు. కానీ ఇతర రాష్ట్రాలకు వెళ్లి పోటీల్లో పాల్గొనాల్సి ఉండగా ఆర్థిక ఇబ్బందులు సైక్లింగ్ క్రీడాకారులను వేధిస్తున్నాయి. గతంలో రవళి ఎస్ జి ఎఫ్ అండర్ 19 విభాగంలో రాష్ట్రస్థాయిలో ఎం టి బి,మాస్ స్టార్ట్ 2 గోల్డ్ మెడల్ సాధించింది. హర్షిత ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం, అండర్ 16 విభాగంలో టైమ్ ట్రయల్ వెండి, మాస్ స్టార్ట్ కాంస్యం, రిజ్వాన్ బేగం అండర్ 14 ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాన్ని సాధించి జాతి స్థాయిలో ఆడింది. మాస్ స్టార్ట్ , టైమ్ ట్రావెల్ బంగారు పతకం అందుకుంది. అంకిత అండర్ 16 విభాగంలో మాస్ స్టార్ట్ సిల్వర్ మెడల్ అందుకున్నారు. వీరందరూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసిస్తున్నారు. హర్షిత, రవళి ఎస్టి గర్ల్స్ హాస్టల్లో ఉంటూ ఖేలో ఇండియా సెంటర్లో శిక్షణ పొందుతున్నారు. రిజ్వానా బేగం, అంకితల తల్లిదండ్రులు రోజువారి కూలీలు. వీరు ఇప్పటికీ కర్నాటక, జార్ఖండ్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని, మంచి ప్రతిభ చూపించారు. ఆర్థిక ఇబ్బందులతో పంచకుల లో జరుగు జాతీయ స్థాయి పోటీలకు పోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. దాతలు ఎవరైనా తమకు సహకరించాలని కోరుతున్నారు. వివరాలకు కోచ్ సంజీవ్ 9640760193 ను సంప్రదించగలరు..

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషక పక్షోత్సవాలు

ఐసిడియస్ బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్

నవతెలంగాణ-తొగుట



ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషక పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని ఐసిడియస్ బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్ తెలిపారు. గురువారం మండలం లోని తుక్కాపూర్ అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ లెవల్ పోషణ పక్షం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 వరకు దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడీ, గ్రామ,మండల ,పట్టణ స్థాయిలో పోష ణ పక్షం ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం పోషణ పక్షం - 2024 ప్రతిపాదిత థీమ్ లు, పోషణ్ బీ, పడాయి బీ (పిబిపిబి) సాంప్రదాయ, ప్రాంతీయ, స్థానిక ఆహార పద్ధతులు పోషకాహారం పై అవగాహన, గర్భిణీల ఆరోగ్యం, శిశు, చిన్న పిల్లల ఆహార (ఐవైసిఎఫ్) ఆచరణలు పోషకాహార సూచికలను చేస్తున్నామన్నారు. జిల్లా కోఆర్డినేటర్ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అంగన్వాడి సెంటర్, గ్రామస్థాయిలలో అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యంగా ఉండడానికి చిరుధాన్యా లు ఎంతగానో ఉపయోగపడతాయని సూచిం చారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు, ఐరన్ చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం చివరలో సరైన పోషణ, ఆరోగ్య తెలంగాణ, పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకి అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వేజర్ అంతుల్ ఎన్హెచ్ఎస్ జిల్లా ఐటీ కో-ఆర్డినేటర్ చంద్ర ప్రకాష్, తొగుట సెక్టార్ చెందిన అందరూ అంగ న్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ కార్యకర్తలు, లబ్దిదారులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక

నవ తెలంగాణ - మిరు దొడ్డి



గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అన్నారు. గురువారం మండలంలోని చెప్యాల గ్రామంలోని అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు తప్పనిసరిగా అంగన్వాడి సెంటర్లో గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా వచ్చి పాలు, గుడ్లు, ఆకుకూరలు పౌష్టికైనా ఆహారాన్ని తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తప్పనిసరిగా గర్భిణీలు బాలింతలు ఆకుకూరలు పాలు గుడ్లు వంటివి తీసుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డ బలంగా ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా పౌష్టికాహారం ఎంతో అవసరమని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గ్రామీణ ప్రాంతంలోని పేద బడుగు బలహీనవర్గాల కు మంచి పౌష్టికాహారం అందించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు, సామ్సన్ , అంగన్వాడి టీచర్లు సుజాత, అనురాధ,కర్ణ లక్ష్మీ, లక్ష్మీ నసిమ, రమ,పునమ్మ,రేణుక బుజ్జమా, షబానా,అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లు తీసుకునే కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



నవ తెలంగాణ - సిద్దిపేట

అడ్మిషన్స్ ఆఫర్ పేరిట విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రయివేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ తీసుకుంటున్నాయని, విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా విచ్చలవిడిగా అడ్మిషన్‌లు తీసుకుంటూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా వీటిపైన అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి, నాయకులు వంశీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగడి కిష్టాపూర్ లో గోటి తలంబ్రాల దీక్ష

గోటితో వడ్లు వలిచి భక్తిని చాటుకున్న గ్రామస్థులు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని అంగడి కిష్టపూర్ గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో గురువారం శ్రీ రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాచలం శ్రీరాముని కళ్యాణ తలంబ్రాలు గోటితో వడ్లు వలిచే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. భద్రాచలంలో నిర్వహించే సీతారాముల కళ్యాణం కోసం ప్రత్యేకంగా వడ్లను గోటితో వలిచి వాటిని తిరిగి భద్రాచలం పంపే మహా భాగ్యాన్ని అంగడి కిష్టాపూర్ గ్రామానికి ఇవ్వడం అదృష్టంగా భావిస్తూ ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకట నరసింహశర్మ గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, మాజీ ఉపసర్పంచ్, కొండల్ రెడ్డి, గుడాల అశోక్, బల్లి నాగరాజు, మహేందర్ రెడ్డి, గడీల తిరుపతి, వెంకటేష్, చారి, తోట సత్యం, సాయిలు, రాజు, గణేష్, మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు తదితరులున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు నగదు ప్రోత్సాహకం, ప్రగతి చక్ర అవార్డులను గురువారం డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అందించారు. జనవరి 2024, ఫిబ్రవరి 2024 మాసాలకు గాను ప్రగతి చక్ర అవార్డ్స్ మరియు జనవరి 2024 నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్స్ కండక్టర్లకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెట్ శ్రీధర్, ట్రాఫిక్ సూపరింటెండెట్ నర్సయ్య మెకానిక్ సూపరింటెండెట్ సామ్యూల్, అకౌంటెంట్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల ట్రాక్టర్ల ఉచిత సర్వీసింగ్ క్యాంపు



నవ తెలంగాణ - కొండపాక

కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ఎస్కార్ట్ కంపెనీ వారి చేర్యాల కు చెందిన కపిలేశ్వర ట్రాక్టర్స్ పవర్ ట్రాక్ ఆధ్వర్యంలో గురువారం రైతులకు చెందిన ట్రాక్టర్లకు ఉచిత సర్వీసింగ్ క్యాంపు నిర్వహించారు. మండలంలోని సుమారు 60 ట్రాక్టర్లకు ఉచితంగా సర్వీసింగ్ చేశారు. రైతులకు ఉపయోగకరంగా ఉండడం కోసం అన్ని మండలాలలో క్యాంపులు నిర్వహిస్తామని పవర్ ట్రాక్ ట్రాక్టర్స్ డీలర్ సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఎం అరుణ్, మహేష్, శ్రవణ్, మెకానిక్ ల బృందం పాల్గొనింది.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు

ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం పంతులు తండాలోని అంగ న్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక హాజరై మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు చిరుధాన్యాలు తినాలని, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రమ, సెక్రటరీ సతీష్, అంగన్వాడి టీచర్లు జ్యోతి, బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్యకు నివాళులర్పించిన నాయకులు



నవతెలంగాణ- అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి కృష్ణ, మధు తండ్రి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ నాయకులు చంద్రయ్య చిత్రపటానికి పూలమాలవేసి, నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ సర్పంచ్ లు ముత్యాల సంజీవరెడ్డి, బద్దం రాజిరెడ్డి, మల్లారెడ్డి, పీరెళ్ల లింగమూర్తి, రాజు, తంగళ్ళపెల్లి రమేష్, సంజీవ్ పాల్గొన్నారు.